“ఓ ప్రజలారా ! నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు మరియు పరిశుద్ధమైన వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు . ప్రవక్తలకు ఆదేశించిన దానినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు : “ఓ ప్రజలారా ! నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు మరియు పరిశుద్ధమైన వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు . ప్రవక్తలకు ఆదేశించిన దానినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు . దివ్య ఖుర్ ’ఆన్ లోని అల్లాహ్ ప్రకటన : “ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వాటినే తినండి మరియు సత్కార్యాలు చేయండి . నిశ్చయంగా , మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు ” [సూరహ్ అల్ ము’మినూన్ 23:51]; మరియు అల్లాహ్ మరో ప్రకటన: “ఓ విశ్వాసులారా ! మీరు నిజంగా కేవలం ఆయన (అల్లాహ్)నే ఆరాధించేవారు అయితే ; మేము మీకు జీవనోపాధిగా ప్రసాదించిన పరిశుద్ధ (ధర్మసమ్మత)మైన వాటినే తినండి …” [సూరహ్ అల్ బఖరహ్ 2:172]. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక సుదూర ప్రయాణీకుడి గురించి ప్రస్తావించినారు , అతడి తలవెంట్రుకలు చిందరవందరగా ఉన్నాయి , అతడి శరీరమంతా మట్టికొట్టుకుని ఉంది , అతడు తన రెండు చేతులు ఆకాశం వైపునకు చాచి “ఓ నా ప్రభూ! ఓ నా ప్రభూ !” అంటూ వేడుకుంటున్నాడు. మరి చూడబోతే అతని ఆహారం హరాం (ధర్మసమ్మతమైనది కాదు); అతని పానీయం హరాం, అతని దుస్తులు హరాం , మరియు అతని పోషణ పూర్తిగా హరాం . మరి అది (అతని దుఆ, వేడుకోలు) ఎలా స్వీకరించబడుతుంది ?”

[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు :]

ఈ హదీథులో దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు : నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు , మరియు పరమ పవిత్రుడు, కొరతలు, లోపాలు మరియు దోషాలు లేనివాడు మరియు పరిపూర్ణతలతో కూడిన సంపూర్ణ గుణగణాలు , లక్షణాలు కలిగిన వాడు . ఆయన మంచిని మరియు పరిశుద్ధమైన వాటిని , మరియు కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఆచరించిన వాటిని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకానికి అనుగుణంగా ఉన్న వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు – అవి ఆచరణలైనా, పలుకులైనా లేదా నమ్మకాలైనా . వీటి ద్వారా తప్ప ఎవరూ అల్లాహ్ సామీప్యానికి చేరుకోవాలని కోరుకోరాదు . విశ్వాసి తన ఆచరణలను ఉత్తమమైనవిగా మార్చుకోవడానికి ఉన్న మార్గాలలో ఉత్తమమైనది ఏమిటంటే అతడు తినే ఆహారం పరిశుద్ధమైనదై ఉండడం , అంటే హలాల్ సంపాదన ద్వారా సంపాదించినది మాత్రమే తినడం . అది అతడి ఆచరణలను పరిశుద్ధ పరుస్తుంది . ఆ విధంగా అతడి ఆచరణలు పరిశుద్ధమవుతాయి. కనుక, అల్లాహ్ తాను ప్రవక్తలకు , సందేశహరులకు ఏదైతే ఆదేశించినాడో , దానినే విశ్వాసుల కొరకు కూడా ఆదేశించినాడు : ధర్మసమ్మతమైన దానిని (హలాల్) మాత్రమే తినండి మరియు మంచి పనులు చేయండి’ అని. అల్లాహ్ ప్రకటన , { يَا أَيُّهَا الرُّسُلُ كُلُوا مِنَ الطَّيِّبَاتِ وَاعْمَلُوا صَالِحًا ۖ إِنِّي بِمَا تَعْمَلُونَ عَلِيمٌ } [ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వాటినే తినండి మరియు సత్కార్యాలు చేయండి . 17 నిశ్చయంగా , మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు . సూరహ్ అల్ ము’మినూన్ 23:51]; మరియు అల్లాహ్ ప్రకటన : { يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ } [ఓ విశ్వాసులారా ! మీరు నిజంగానే కేవలం ఆయన (అల్లాహ్)నే ఆరాధించేవారు అయితే ; మేము మీకు జీవనోపాధిగా ఇచ్చిన పరిశుద్ధ (ధర్మసమ్మత)మైన వాటినే తినండి , సూరహ్ అల్ బఖరహ్ 2:172] ఇంకా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హరాం (ధర్మ

విరుద్ధమైనది) తినరాదని హెచ్చరించినారు . అది ఆచరణలను నాశనం చేస్తుంది . అది ఆచరణలు (అల్లాహ్ వద్ద) స్వీకరించబడడాన్ని నిరోధిస్తుంది ; ఆ బాటసారి ఆమోదయోగ్యమైన స్పష్టమైన మార్గాలను ఉపయోగించినప్పటికీ అతని ఆచరణలు ఆమోదయోగ్యం కావు : ఉదాహరణకు: మొదటిది: (అల్లాహ్ ’కు) విధేయతను చూపే వాటిని ఆచరించుటకు అతడు ఎంత దూరం ప్రయాణించినా, అంటే హజ్ చేయడం, జిహాద్ లో పాల్గొనడం , అలాగే బంధుత్వాలను గౌరవించడం , వాటిని నిభాయించడం మొదలైనవి చేసినా , చేస్తూ ఉన్నా . రెండవది : తల వెంట్రుకలను దువ్వుకోకపోవడం వల్ల చిందరవందరగా ఉన్న వెంట్రుకలు , దుమ్ము కారణంగా రంగు మారిన చర్మం మరియు అతని ఒంటిపై బట్టలు కూడా రంగు మారి , అతను నిస్సహాయంగా దీనస్థితిలో ఉన్నాడు . మూడవది: అతడు తన రెండు చేతులను ఆకాశం వైపునకు ఎత్తి దుఆ చేయడం . నాల్గవది : అల్లాహ్ ’ను ఆయన పేర్ల ద్వారా పట్టుదలతో వేడుకొనడం : “ఓ నా ప్రభూ ! ఓ నా ప్రభూ !” అంటూ. ఈ విధంగా ప్రార్థనలకు జవాబు లభించటానికి ఆవశ్యకమైన అన్ని మార్గాలు ఉన్నప్పటికీ , అతడికి ఏ సమాధానమూ లభించ లేదు; ఎందుకంటే అతని ఆహారం, పానీయం మరియు బట్టలు హరాం (అక్రమమైనవి), మరియు అతడు హరాం (ధర్మ విరుద్ధమైన , అక్రమమైన వాటి) ద్వారా పోషించబడ్డాడు . ఈ హదీథులో వర్ణించబడినటువంటి వ్యక్తి విన్నపానికి , అతని వేడుకోలుకు సమాధానం లభించడం దాదాపుగా అసంభవం; దానికి ఎలా సమాధానం లభిస్తుంది ?

http://sunnah.global/hadeeth/te/show/4316